


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
3 సెప్టెంబర్ 2024
తెలంగాణ ప్రాంతీయం


### తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం

# తీజ్ సంబరాలు

## తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం తీజ్ సంబరాలు

**మహేశ్వరం, సెప్టెంబర్ 02 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ సంబరాలు గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించాలని బడంగ్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ నాయక్ అన్నారు. గిరిజన సాంప్రదాయ సంస్కృతిక అనవాయితీగా వస్తున్నా ఆషాడమాసంలో తీజ్ పండుగ ప్రపంచ దేశానికి ఆదర్శంగా తీసుకోవాలని, పండుగ సంబరాలు ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతి గాంచిన సేవాలాల్ మహారాజ్ మేరా మాయాడి అమ్మవారి ఆశీర్వాదంతో బంజారా పండుగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన అధ్యక్షులు వి. రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు సి. బాజీ సింగ్, ఎల్. సిల్మానాయక్, జనరల్ సెక్రెటరీ ఏ. రాందాస్ నాయక్, జైంట్ సెక్రెటరీ ఎస్. రాములు నాయక్, ట్రెజరర్ డి. నాగేశ్వరరావు నాయక్, శంకర్ నాయక్, డాక్టర్ ఎం. రాజేశ్వర్ నాయక్ కాలనీ

ఆవరణలో కనుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9 రోజులు సీత్ల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకుల మహిళల చిన్నలు పెద్దలు తారతమ్యం లేకుండా పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు సైతం వినూత్న రీతిలో బడంగ్ పేట్ యువత పెద్దలకు ఆకర్షణీయమైన దుస్తులు మహిళలు తీజ్ పండుగ వేడుకలు సందర్భంగా చివరి రోజుకు ఆనంద ఉత్సాహాలతో బడంగ్ పేట్ వాతావరణం ఆటల పాటల, గిరిజన నృత్యాలు చూడటానికి తండోపకాలనీ కదిలి రోడ్డు నిండా మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశానికి తీజ్ పండుగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైన అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటిన లంబాడి అనవాయితీగా వస్తున్నా మొలకల పండుగ తీజ్ ప్రపంచ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్లలు

చిన్నలు, పెద్దలు, అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పిల్లలు ఉయ్యాలలో ఆడుతూ ప్రత్యేక పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కార్యక్రమం విశేషంగా ఆకట్టు కున్నది. గోధుమలు చిన్న చిన్న బుడ్డిలలో మట్టి ఎరువు వేసి ప్రత్యేక పాటలు పాడుతూ రోజు మూడు పూటలు నీళ్లు పోస్తూ మొలకెత్తు మొలకలను తీజ్ అన్నారు. పండుగ కేవలం పెళ్లి కాని -మిగతా 2లో

### లోతట్టు ప్రాంత

# ప్రజలను అప్రమత్తం చేయాలి

- సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు ఏర్పాట్లు చేయాలి
- నీటి వనరులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- వరదలు, నీటి వనరుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 02( నినాదం న్యూస్):** భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. పరిస్థితులను అంచనా వేస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ లో వరదలు, నీటి వనరుల నిర్వహణపై అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి అధికారులతో సమీక్షించారు.మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద వస్తుందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని నిలువను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వరద నీటికి దిగువకు విడుదల చేయాలన్నారు. ప్రాంతాల్లో మత్స్యకారులు, గొర్రె కాపరులు ఉండకుండా చూడాలన్నారు. చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులలో నీటి నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చిన్న నీటిపారుదలశాఖ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలలో ప్రస్తుత నీటి నిల్వలు, వస్తున్న వరద ను అంచనా వేయాలన్నారు. చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మత్తడి దూకే చెరువులు, కుంటల కారణంగా ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురై అవకాశం ఉంటే వెంటనే సదరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీపీఓ ఆశాలత, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- శ్రీరాంపూర్ మండలంలో పర్యటించిన సీపీ శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 02( నినాదం):** భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రామగుండం సీపీ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సోమవారం సీపీ శ్రీనివాస్ పర్యటించారు. మత్స్యకారుడు గల్లంతైన కూనారం చెరువును సందర్శించారు. ఉసెన్మియా వాగు, గుంపుల వద్ద మానేరు వరద ఉధృతి ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. అత్యవసర పరిస్థితిలలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రత చర్యలపై అధికారులకు ఆదేశాలిచ్చారు. కారో బార్ గల్లంతైన కొత్తపల్లి నక్కల వాగును పరిశీలించారు. వరద ప్రవాహం అధికంగా ఉండే నదులు, కాలువలు, జల పాతాల ప్రదేశా లకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపా రు. వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగ కుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ అందుబాటులో -మిగతా 2లో

### లోతట్టు ప్రాంతాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

- మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి



**మంథని సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రు రమ సురేష్ రెడ్డి అన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల వలన ప్రాజెక్టు గేట్లను ఎత్తి అధికారులు నీటిని గోదావరి నది ద్వారా కిందికి వదలడం తో గోదావరి నది నీటిమట్టం పెరిగి వరద ఉధృతి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సైతం -మిగతా 2లో

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

**జమ్మికుంట,సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**



రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట- బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్య చోటు చేసుకుంది. మంచిర్యాల రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొదారి శ్రీకాంత్(26) అనే యువకుడు సోమవారం జమ్మికుంట- బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు శ్రీకాంత్ గత కొంతకాలంగా ఇంట్లో నుండి డబ్బులు తీసుకొని ఖర్చు చేసేవాడు. దీంతో తల్లిదండ్రులు మందలించడంతో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి కొమరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సంపత్ పేర్కొన్నారు.

## లారీలు ట్రక్కులు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేయాలి

### -ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను ఎస్ ఆర్ నాయక్ నగర్ కు చెందిన నాయకులు ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సార్ నాయక్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియాకి సంబంధించి ట్రక్కులను, లారీలను రోడ్ల వెంట ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తూ ప్రమాదాలకు జరిపిస్తున్న వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనాలోచితంగా వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ జామ్ కావడానికి కారణమవుతున్నాయని సూచించారు. ఎందుకు ఎమ్మెల్యే వివేకానందు స్పందిస్తూ వెంటనే ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ కు ఫోన్ చేసి వర్షం తగ్గిన వెంటనే ట్రక్కులు, లారీలను పార్కింగ్ నిలవకుండా వారికి కేటాయించిన స్థలంలోని పార్కింగ్ చేసుకునే విధంగా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఏసీపి ని ఆదేశించారు. గతంలో గంజాయి సమస్య పరిష్కారం కోసం ఎస్సార్ నాయక్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, నేతలు ఎమ్మెల్యే ను సంప్రదించగా ముఖ్యమంత్రి కి లేఖ రాసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పివి భాస్కర్ రెడ్డి ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణచంద్రగుప్త, ఉపాధ్యక్షుడు హరిబాబు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి దుర్గారావు, అనిల్ కుమార్, సీతారామరాజు, రామరాజు, కె.వి.రాజు, అలీ భాయ్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....**అప్రమత్తంగా ఉండి వరద ఉధృతి పెరిగినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని లేనిపక్షంలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుందని అటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా అధికారులకు సమాచారం అందించాలని కోరారు.రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సైతం ఎప్పటికప్పుడు అధికారులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడి అప్రమత్తం చేస్తున్నారని వరద కు సంబంధించిన ఉధృతిని తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ పోలీస్,రెవెన్యూ,మున్సిపల్ తదితర శాఖలను సమన్వయం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు వరద వలన ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం తో పాటు పునరావాస కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆమె వెంట మంథని సీఐ రాజు గౌడ్ ఎస్ ఐ రమేష్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ, 108 సృష్టికర్త డాక్టర్ వైఎస్ఆర్

**జమ్మికుంట, ఆగస్టు 2 ( నినాదం న్యూస్):**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రజా క్షేత్రంలో మరుపురాని నేతగా జన హృదయాలను గెలుచుకున్న నేత అన్నారు.. నేటికీ వారు మృతిచెంది15 ఏళ్ళు గడిచినా ప్రజలకు వారు అందించించిన సంక్షేమ పథకాలకాలైన రైతులకు ఉచిత విద్యుత్ ,ఇందిరమ్మ ఇళ్లు,ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో బ్రతికే ఉన్నారని గుర్తు చేశారు.. రైతుకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కు దక్కుతుంది తరువాత 2 లక్షల రుణమాఫీ తో సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి దక్కుతుంది అన్నారు.. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి పాలన స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలం అందరం రానున్న రోజులలో 6 గ్యారంటీ లను ఇంటింటికీ చేరవేస్తామని ఇందిరమ్మ ఇళ్ల తో పాటు, మహిళలకు 2500 నగదు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో డి సి సి సెక్రటరీ గూడెపు సారంగపాణి, బిసి సెల్ అధ్యక్షులు అరెల్లి రమేష్ గౌడ్ ,మహిళా నాయకురాలు మానస,కాంగ్రెస్ నాయకులు మహిపాల్ యాదవ్,దంసాని తిరుపతి,మంకు ఐలయ్య,మేకల సురేష్ ,ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,మర్రి వీరారెడ్డి,గద్దె శ్రీనివాస్,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గుడెపు ఓదెలు,ముద్రబోయిన రాములు,ముదిడ్డ రమేష్ ,మధన్ రావు, జెలెందర్ రెడ్డి కుమారస్వామి,రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,రఫీ,సుధాకర్ రెడ్డి, రెడ్డి సారంగం,భోగం చిరంజీవి,రమేష్,బండి మల్లయ్య, శ్యామ్,సుమన్,రాజు, ఎన్ ఎస్ యు ఐ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు...

## మధుర జ్ఞాపకాలతో పరిసరాలను మైమరపించిన పూర్వ విద్యార్థులు

**మహేశ్వరం, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**



దాదాపు 22 ఏళ్ళ క్రితం వాళ్ళంతా ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఆ తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. కొందరు ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తుంటే మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇంకొందరు బిజినెస్లు చేసుకుంటున్నారు. వీళ్ళంతా 22ఏళ్ళ తర్వాత మహేశ్వరంలోని కాకి సత్యనారాయణ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని ఇలా కలుసుకున్నారు. ఆ అపూర్వ కలయిక వేల ఆనందంతో అటలా దుకున్నారు. పాటలు కూడ పాడుకున్నారు. మరోసారి చిన్నపిల్లలా మారి ఒకరినొకరు ఆప్యాయంగా పలుక రించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీళ్ళంతా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు. 2003లో 10వ తరగతి పూర్తి చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో 140 మంది పాల్గొనగా 20 మందికి పైగా అమ్మాయిలు కూడ ఉన్నారు. వీళ్ళలో చాలా మంది 2003 తర్వాత ఇప్పుడే కలుసుకోవడం విశేషం. ఇన్నాళ్ళకు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో చెప్పలేని అనుభూతికి లోనియ్యారు. ఆనందంతో అలాయి బలాయ్ చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో చేసిన కొంటె పనులను గుర్తు చేసుకొని ఎంజాయ్ చేశారు. చనిపోయిన తమ క్లాస్ మెంట్లకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారందరి ఫోన్ నంబర్లు సేకరించి చివరకు ఇలా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీశైలం, సత్తయ్య, భాస్కర్, జగన్ మోహన్, రాందాస్, ఇంద్రసేన, పెంటారెడ్డి, చైతన్యకుమార్, నిర్వాహకులు ఆదిల్ల మల్లేష్, దేవేందర్ నాయక్, చక్రిఅశోక్, గుడిసె మల్లేష్, ఎం శంకర్, డి అశోక్, ఆంధ్యా నాయక్, డి జంగయ్య, రాఘవచారి, వెంకటేష్, మహేష్, ప్రభాకర్, రాజేష్ కన్నా, మోతిలాల్ పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం తీజ్ సంబరాలు

**మొదటి పేజీ తరువాయి.....** ఆడపిల్లలు మాత్రమే ప్రత్యేక ఉపవాసాలు ఉండి జవారి రోటి బాజీ తింటూ ఉత్సాహాలతో ఎంతో ఆకట్టుకున్నది. చిన్నలు పెద్దలు తారతమ్యం లేకుండా ఆనంద ఉత్సాహాలతో మునిగితేలుతున్నారు. మొలకల పండుగ వచ్చిందంటే తండా వాతావరణంతో మారుమ్రోగుతోందన్నారు. పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో వ్యవసాయం రంగంలో పాడిపంటలు అభివృద్ధి రావాలని ఆనాటి నుండి వస్తున్నా చరిత్రాత్మకంగా లంబాడీ తీజ్ పండుగ ఎంతో పవిత్రమైనదన్నారు. ఆదివాసుల లంబాడి సంస్కృతి ప్రతి ఒక్కరూ విద్యావంతురాలు దేశపురోగతి ప్రపంచ దేశాల్లో రైల్వే మార్గం ముందు గిరిజన నాయకుల నడకతోనే మార్గం చరిత్ర సృష్టించారని కొనియాడారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రాజేశ్వర్ నాయక్, లోక్ లాల్ నాయక్, హిరాసింగ్ నాయక్, బలరాం నాయక్, పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్, జెమ్లా నాయక్, కృష్ణ నాయక్, లక్ష్మణ్ సింగ్, నర్సింగ్ నాయక్, పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

**గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్**

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్ ఉత్స వాలని ఘనంగా నిర్వహించాలని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం విద్య టౌన్షిప్ పరిధిలోని మేరమ్మ యాడి ఆశీస్సులతో గిరిజనులు దినదిన అభివృద్ధి చెందాలని గిరిజన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన బంజారాల 'తీజ్ ఫెస్టివల్' ఉత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ మేరామా యాడి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా పండువలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తు న్నారని కొనియాడారు. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాజి సింగ్, సిల్మా నాయక్, రాందాస్ నాయక్, రాములు నాయక్, నాగేశ్వరరావు నాయక్, బంధువులు మిత్రులు పెద్దలు నాయకులు స్నేహితులు కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....**ఉంచామన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597ఫోన్ చేయాలన్నారు.ప్రజలు అత్యవసరమైయితే తప్ప బయటకి రావద్దని కోరారు.ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి. రాజు, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్, పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పేదల గుండె చప్పుడు "వైయస్ఆర్"

### 15వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన, ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** పేద ప్రజల గుండెల్లో చిరస్మనీయుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే కాల యాదయ్య పేర్కొన్నారు.. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనస భ్యులు కాలే యాదయ్య నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు
అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీ యుడు, వైయస్ రాజశేఖర్రుడు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ జలయజ్ఞం ఫీజు రియంబర్స్మెంట్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. స్కూలుకు వెళ్లే పిల్లల నుండి ముసలి పండు వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు, పేద ప్రజల గుండెల్లో చిరస్వనియుడుగా.. చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం పి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు పెంటయ్య గౌడ్, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యువజన అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు పొట్ట ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ళ సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం మొకిలా గ్రామం లా పొలమా విల్లాస్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నాడు పర్యటించి., అక్కడ ఉన్న ప్రజలతో కలిసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ కూడా బయటకు రావద్దనీ.వరద నీరు విపరీతంగా వస్తున్న నేపథ్యంలో గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎప్పటి కప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షించాలని అన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని,అత్యవసర సమయాల్లో నన్ను గాని మా కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.

## హైడ్రా పేరుతో పేదలకు అన్యాయం చేయొద్దు

### బీజేవైఎం నాయకులు నరేష్ యాదవ్



**చేవెళ్ళ, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):** నిజాలు తెలుసుకొని అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చివేయాలని, పేదలకు ఇబ్బంది కలగకుండా చూడా లని చేవెళ్ల బీజేవైఎం నాయకులు నరేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పేదలు పైసా పైసా కూడా పెట్టుకుని కట్టుకున్న ఇండ్లను నిర్ధాక్షణంగా కూల్చివేయడం తెలంగాణ ముఖ్యమంత్రికి సరికాదన్నారు. బుల్డోజర్ రాజకీయాలతో పేదల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు హైడ్రా పేరుతో పేదల ఇండ్లను నిర్దాక్షణంగా కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పెద్దలను కొట్టే దమ్ము లేక, పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలకు అన్యాయం చేయొద్దని ఆయన అన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్.ఐ వెంకటేష్

### కత్వా వాగు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎస్.ఐ - వాగు నీటి ప్రవాహం వద్ద పోలీసు భద్రత




**మహేశ్వరం, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అమనగల్లు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ కోరారు.ఆదివారం మండల పరిధిలోని మేడిగడ్డ తాండ. శంకర్ కొండ తాండ గ్రామపంచా యతీల మధ్య ఉన్న కత్వా వాగు పొంగి ప్రవహిస్తున్న కత్వా వాగును ఎస్.ఐ వెంకటేష్ గిరిజన ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రజలు చేపల వేటకు వాగు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ కోసం వాగు వద్దకు వెళ్ళొదన్నారు.వాగులు వంకలను ప్రజలు దాటే సాహసం చేయకుండా రైతులు ప్రజలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి .కానిస్టేబుల్స్ ప్రవీణ్. ఇబ్రహీం.మల్లేష్.శివ కుమార్ మరియు గిరిజన ప్రాంతా ప్రజలు విజయ్ రాథోడ్.సురేష్.భాస్కర్.సిద్దు.రాజ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

## అధిక వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు జిల్లాయంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నది కలెక్టర్ సోమవారం మెదక్ మండలం లోని తిమ్మనగర్, రాయిన్ పూర్,మల్క పూర్ గ్రామాల్లో, హవేలు ఘనపూర్ మండల కేంద్రంలో వర్షం కారణంగా ధ్వంసం అయన రోడ్డు,పంటలు,కాలువలు,చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సంఘటనలు జరిగిన తర్వాత మేల్కొనకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్లయితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయినవని ఏ సమయంలోనైనా బ్రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లిస్ట్ తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం అందజేయాలని అటువంటి లిస్టును మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ లకు అందజేయడం జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ అధికారి లక్ష్మణ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా బిందు చౌహాన్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం దుర్గాభవాని నగర్ కాలనీ కు చెందిన బిందు పృథ్వీరాజ్ తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దూదు చౌహాన్, అదిరా చౌహాన్, శ్వేత రాజారాం చౌహాన్, భగవాన్ చౌహాన్, రాథోడ్ పద్మ తారా సింగ్, ధనరాజ్ రాథోడ్, నవదీప్ రాథోడ్ , కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమెకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మ దిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు

## భారీ వర్షాలతో కూలిన ఇండ్లు

### వివరాలు సేకరించిన రెవెన్యూ అధికారులు



**కొడంగల్ నినాదం:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. కూలిపోయిన ఇండ్ల వివరాలను తహసీల్దార్లు సేకరించిన వివరాల ప్రకారం, కొడంగల్ మండలంలోని అంగడిరాయిచూరు గ్రామంలో కళ్యాణ్ కుమార్, కస్తూరి పల్లి గ్రామంలో కె.గోపాల్ రెడ్డి, జోగు సాయమ్మ, పర్సాపూర్ గ్రామంలో జి.రాజు, రుద్రారం గ్రామంలో ఎండి మొల్ల లతీఫ్ సాబ్, బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్ల గ్రామంలో మంగళి పద్మమ్మ, బ్యాగరి బసయ్య, కారా అక్కమ్మ, మహంతి పూర్ గ్రామంలో కొండమొల్ల హన్మంతు ల ఇండ్లు పాక్షికంగా కూలినట్లు కోడంగల్ బొంరాస్ పేట్ మండలాల తహసీల్దార్ లు బి.విజయ్ కుమార్, పద్మావతి లు పేర్కొన్నారు. కూలిపోయిన ఇండ్ల వివరాలు సేకరించి తాండూరు ఆర్డీవో కార్యాలయానికి సమాచారం అందించినట్లు వారు తెలిపారు.ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం అందించనున్నట్లు పేర్కొన్నారు.

### సెప్టెంబర్ 6న చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం సభ్యులందరూ హాజరు కావాలి : మామిడి సోమయ్య



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో నిర్వహించాలని సొసైటీ కార్యవర్గం నిర్ణయించిందనీ సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటనలో తెలిపారు. తమ సొసైటీకి ప్రభుత్వం స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో నిర్ణయించడం జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం 2008లో ఈ సొసైటీ ఏర్పడిందని, సుమారు 1400 మంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రికి, మంత్రులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని చెప్పారు. ఈ నెల 6వ తేదీన జరిగే సొసైటీ సాధారణ సమావేశం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కీలకమైన ఈ సమావే శానికి సొసైటీ సభ్యులందరు తప్పని సరిగా హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఐసి ప్రతి భారతీయుడికి ఆర్థిక భద్రత

- నేటి నుండి వారం రోజులు ఎల్ఐసి వారోత్సవాలు
- జమ్మికుంట శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్మానుయేల్




**జమ్మికుంట సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)సగటు భారతీయుడికి బీమా రూపంలో ఆర్థిక భద్రత కల్పించడం జరుగుతుందని జమ్మికుంట ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జనపాల విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని శాటిలైట్ ఎల్ ఐ సి బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఎల్ఐసి 68 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం లియాపీ నాయకులు ఎల్ఐసి ఏజెంట్లతో కలిసి మేనేజర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయలు క్లైమ్ ల రూపంలో పాలసీదారుల కుటుంబ సభ్యులకు చెల్లించడం జరిగిందని తెలిపారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి 98 లక్షల మందికి జీవిత బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ భీమా చేసి ధీమాగా ఉండాలని ఆయన కోరారు .ఎల్ఐసి వారోత్సవాలు ఈనెల 2 నుండి 6 వరకు జరుగుతాయని అన్నారు. ఎల్ఐసి కార్యాలయంలో ఈనెల 3న జమ్మికుంట పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 6న బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు రూపిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, సంపత్, హేమావతి హుజురాబాద్ జమ్మికుంట లియాపి అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్ గౌడ్, డివిజన్ నాయకులు కొండ తిరుపతి, ఒగ్గు రమేష్, ఎగ్గెటి కుమారస్వామి, సారంగపాణి, ఏబూసి శ్రీనివాస్ , ఎల్ఐసి అధికారులు, ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు అద్దె భవనాలే దిక్కా...?

- విద్యార్థులకు సొంత భవనాలు కలగా మిగిలేనా
- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్



**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్ ):**
సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అరకొర వసతులతో అద్దె భవనాలతో నెట్టుకొస్తున్న బీసీ సంక్షేమ హాస్టల్లో ఈసారైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో హాస్టళ్లకు పక్కాభవనాలు నిర్మించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమస నితిన్ ఆద్వర్యంలో బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు సొంత భవనాలు లేక అద్దె హాస్టల్లో ఇబ్బందులకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చొరవ చూపి పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గత ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఎమ్మెల్యేలకు, మంత్రులకు, కలెక్టరేట్లు కార్యాలయాలు కట్టారు తప్ప, సంక్షేమ హాస్టళ్లను పట్టించుకున్న పాపాన పోలేదు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి సంక్షేమ హాస్టలకు నూతన భవనాలు నిర్మిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూపా శ్యాం,జిల్లా ఉపాధ్యక్షుడు నల్లాగోని శ్రీనివాస్,నగర అధ్యక్షులు అనుమాస నితిన్,బీసీ సంఘం జిల్లా నాయకులు ఎడ్ల ఉమామహేశ్వర బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల తహసీల్దార్ కార్యాలయం చుట్టూ జలమయం



**కోరుట్ల (నినాదం న్యూస్) :**
రాష్ట్రంలో రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు జగిత్యాల జిల్లా కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చూట్టూ జలమయంగా మారిందని చెరువులు కుంటలు కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు.సోమవారం కోరుట్లలో జలమయం అయినా ప్రాంతాలను కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ పక్షాన వివిధ సంఘాల నాయకులతో కలిసి పర్యవేక్షించారు అనంతరం తహశీల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శనగర్, ముత్యాల వాడ,అయిలాపూర్ రోడ్,తాళ్లచెరువు లోతట్టు ప్రాంతాలు ఇంక కొన్ని వార్డులు జలమయం అయ్యాయని పేర్కొన్నారు. వాగు పరివాహక ప్రాంతం చెరువులు కుంటలు బఫార్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేయడం కోరుట్లలో ఆనవాయితీగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో తీసుక వచ్చిన హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో కోడ్రా పేరిట చట్టాన్ని తెచ్చి ఆక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించి ప్రభుత్వ స్థలాలను కాపాడలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, ఎలిశెట్టి గంగారెడ్డి, ఆలీ నవాబ్, శనిగారపు రాజేష్, సురేష్, ప్రసాద్, అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన వోడితల ప్రణవ్..

**-అధైర్య పడకండి అండగా ఉంటాం**

**-వరద నివారణకు అవసరమయ్యే చర్యలు చేపడతాం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను,వరద ప్రభావిత ప్రాంతాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాలైన హుజురాబాద్ పట్టణంలోని 15, 17 వార్డులోని మామిండ్లవాడను, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లతో కలిసి సందర్శించి,స్థానికులతో మాట్లాడారు.రాబోయే కాలంలో వరద నివారణకు అవసరమయ్యే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్,అధికారులతో మాట్లాడి వరద నివారణకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని కోరారు.వరద ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్య వస్తే వెంటనే అధికారులకు తెలపాలని ప్రజాప్రతినిధులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు కూడా వరద ప్రాంతాల్లోని ప్రజలకు సహాయక చర్యలు అందించాలని సూచించారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ

**-అభినందించిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్)**
గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో భారత ప్రధాని జిల్లా పర్యటనలో సందర్భంగా భద్రతాపరంగా నిర్వహించిన డ్యూటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏ ఆర్ అదనపు ఎస్పీ భీమ్ రావు ను రాష్ట్ర డీజీపీ కమెన్డేషన్ లెటర్ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో




ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి సదరు సర్టిఫికెట్ ను అభినందించారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ మరిన్ని రివార్డులు, అవార్డులు సాధించాలని సమర్థవంతమైన సేవలు ద్వారా పోలీసులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం న్యూస్ ):**
నగరంలోని 47 డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు నగర పాలక సంస్థ అందించే కిట్లను సోమవారం స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫోద్దీన్ అందజేశారు.ఈ కిట్టులో కొబ్బరి నూనె, సబ్బులు,రైన్ కోట్ షూ, టవల్స్, అప్రాన్, ప్యాంటు క్లాత్, సారీస్ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ వైద్యుల శ్రీధర్, జవాన్ మహమ్మద్ ఫసిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ భూముల్లో వివాదం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
తమ వ్యవసాయ పొలాల పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను పాడి పశువుల కోసం వాడుకుంటుంటే కొందరు దౌర్జన్యం చేస్తూ దాడులకు తెగబడితున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 229 లో మూడు ఎకరాల 13 గుంటల అసైన్డ్ భూమి ఉంది. ఆ భూమి గతంలో అదే గ్రామంలో పట్వారీగా పనిచేసిన వానమాముల సంపత్ కుమార్ పేరా అసైన్డ్ చేయగా ప్రస్తుతం డిజిటల్ సైన్ పెండింగులో ఉంది. సదరు పట్వారీ కుటుంబం సభ్యులు గ్రామంలో లేరు. ఆ భూమి పక్కనే ఉన్న రైతులు మెరుగు రాజయ్య, మాదం లింగయ్య, గడల కుమారస్వామి, మద్దెల సరోజన, గడల రాజేందర్, జక్కుల స్వరూప తమ పశువుల కోసం గడ్డివాములు, కల్లం బండలు ఏర్పాటు చేసుకుని గత 20 ఏండ్లుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. కాగా ఇటీవల ఈ భూమి తాము కొనుగోలు చేసానని అదే గ్రామానికి చెందిన బరిగె మీనయ్య అతని కుటుంబ సభ్యులు దౌర్జన్యం చేస్తున్నారని వాపోతున్నారు. గత నెల 19న సదరు వ్యక్తులు మెరుగు రాజయ్య శోభ దంపతులపై దాడి చేయగా వారిపై కేసు నమోదైంది. ఈ భూవివాదం నడుస్తుండగా భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఫీల్డ్ ఎంక్వయిరీ చేసారు. తహసిల్దార్ విచారణ సందర్భంగా దాడి చేసిన వ్యక్తి బరిగె మీనయ్య ఈ భూమిని కొనుగోలు చేశారని తెలుపగా, ఇది ప్రభుత్వ భూమి అని ఇక్కడ అమ్మకం కొనుగోలు చెల్లదని ఈ సందర్భంగా తహసీల్దార్ వారికి తెలిపాడు. అవసరమైతే ఇతర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కొరకు ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

# నక్షత్ర దీక్ష విరమించిన మంత్రి





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో గల భద్రకాళి సమేత శ్రీ వీర భద్రస్వామి వారి శ్రావణ మాస 27 రోజుల నక్షత్ర దీక్ష దిగ్విజయంగా కొనసాగింది..ఈ దీక్ష సమయంలో భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది..అందరికీ శుభం జరగాలని కోరుతూ సుఖ సంతోషాలతో మంచి వర్షాలతో పాడి పంటలతో సస్యశ్యామలం గా ఉండలని సర్వేజనా సుఖినోభవంతు అందరికీ మంచి జరగాలని మాల వేసాను..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ పూజారులు ,అధికారులు స్థానిక నాయకత్వం అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు..స్థానికులను ధన్యవాదాలు.విశ్వాసం కలిగిన భద్రకాళి సమేత కోత్తకొండ వీర భద్ర స్వామి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి..27 రోజులు మంచి పూజలు చేస్తూ భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు..భద్రకాళి సమేత వీరభద్రస్వామి స్వామివారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి..ప్రాచీన కాలం నుండి కాకతీయుల కాలం నుండి కొలువైన ఈ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం..వీరభద్ర స్వామి గుట్ట ఎక్కడం జరిగింది.సామాన్య భక్తులు గుట్ట పైకి ఎక్కేలా మార్గాన్ని మారుస్తాం..ఇప్పటికే దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఒక హాల్ నిర్మిస్తున్నాం..దీక్ష యొక్క ప్రతిఫలం తెలంగాణ యావత్ రైతులు,ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్న..ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే గా రాష్ట్ర మంత్రిగా ప్రజా పాలన లో కొత్తకొండ వీర భద్రస్వామి దర్శనానికి గతంలో ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చారు.. మళ్ళీ ముఖ్యమంత్రి కి స్వామివారి దర్శనానికి తీసుకోచ్చి ఆలయ అభివృద్ధి చేస్తాం..ఈ దీక్ష యొక్క ప్రతి ఫలం రైతులకు సకల ప్రజలకు లాభం జరగాలని వేడుకున్న అన్నారు.


## భారీ వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్)** గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారీ వర్షం మూలంగా లోతుకుంట. కుమ్మరి బస్తి. బిహెచ్ఇఎల్ కాలనీ. ప్రశాంత్ నగర్. రామ్ నగర్. కిష్టమ్మ ఇన్క్లేవ్లో లో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలలో చెట్లు విరిగిపడి ఉండి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందితో తొలగింపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, ప్రేమ్, యాదగిరి గౌడ్, గిరి, సాజిత్ పాల్గొన్నారు.

## వైభవంగా రత్నగిరి జాతర

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర వైభవంగా సాగింది. ప్రతి ఏటా శ్రావణమాసంలోని చివరి సోమ వారం ఈ జాతరను నిర్వహిస్తారు. రత్నగిరిలోని ఎత్తైన గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.



ప్రతి యేడు రత్నగిరి జాతరకు సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. మద్యం సేవించి, మాంసం భుజించి గుట్ట పైకి వెళితే తేనెటీగలు దాడి చేస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. కోరిన కోర్కెలు తీరుస్తూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు కొంగుబంగారంలా నిలుస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ గుట్ట పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మల్లాపూర్, సెప్టెంబర్ 02 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలో గత 3 రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామ గోదావరి పరివాహక ప్రాంతాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు. గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు తగు సూచనలు చేశారు. భారీ వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుండి వరద నీరు వస్తున్న నేపథ్యంలో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నందున, వాగుల వద్ద తగు చర్యలు తీసుకోవాలని గోదావరిలోకి ఎవరిని వెళ్లనివ్వధన్ని అధికారులకు ఆదేశించారు. గోదావరిలోకి చేపల వేటకు వెళ్లొద్దని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా సమాచారం ఇవ్వాలని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, ఎస్సై కిరణ్ కుమార్, ఎమ్మార్వో వీర్ సింగ్, ఇన్చార్జి ఎంపీడీవో, ఎంపీవో జగదీష్, కార్యదర్శి, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్) :**
తెలంగాణా రాష్ట్ర యం బీ సీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాయకత్వానికి నిలువెత్తు రూపమైన శ్రీ నందికంటి శ్రీధర్ జన్మదినం సందర్భంగా అల్వాల్ లోని శ్రీ విజ్ఞాన్ ఆటిస్మ్ స్పెషల్ స్కూల్ చిల్డ్రన్స్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్, సూర్య ప్రకాశ్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి




**అల్వాల్, సెప్టెంబర్ 2( నినాదం న్యూస్) :**
బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వెంకటాపురం డివిజన్ కాంగ్రెస్ కన్వీనర్ కృష్ణ గౌడ్ అన్నారు.వెంకటాపురం డివిజన్ కన్వీనర్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించుకున్నారు. తదనంతరం కృష్ణ గౌడ్ వెంకటాపురం డివిజన్ సాయి నగర్, ఇందిరా నగర్ లో భారీ వర్షం కారణంగా విరిగిపడిన చెట్ల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కాలనీలు సందర్శించి అధికారులతో చెట్లు తొలగించడం విద్యుత్ అధికారులతో కలిసి విద్యుత్ ఏర్పాట్లు గావించారు. ఈ కార్యక్రమంలోఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి. వర్కింగ్ కన్వీనర్ టీవీ భాస్కర్. కేబుల్ శేఖర్.ఎం కె నరేష్. మధుసూదన్ గౌడ్. లక్ష్మి. సదానంద్ ఎం. జోసెఫ్. కే శంకర్. నర్సింగ్ రావు రాజేందర్. పాల్గొన్నారు